విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 17, జనవరి 2023

అట్టహాసంగా కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సీపీఐ అనుబంధం ఎఐఎస్ఎఫ్ , ఎఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన ఈ పోటీలకు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, ఎఐటియుసి జాతీయ సమితి సభ్యుడు రాజారెడ్డి,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువకులు విద్యతోపాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు.ప్రపంచ స్థాయిలో భారతదేశం క్రీడల్లో అత్యున్నత స్థాయిలో ఉందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించి సరిపడా నిధులు కేటాయించాలని విద్యార్థులను యువకులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని విద్యార్థులు,యువకులను దృష్టిలో ఉంచుకుని నగరంలో జాతీయ క్రీడా మైదానాన్ని నిర్మించాలన్నారు.అనంతరం కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యుడు ఎల్లుట్ల నారాయణస్వామి బహుమతుల ఏర్పాటుకు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,కేశవరెడ్డి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్,ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర కార్యదర్శులు రమణయ్య మోహన్, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శులు రాము, ధనుంజయ,సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సుందర్రాజు, మునాఫ్,రమేష్ పాల్గొన్నారు.

బాలలహక్కుల పరిరక్షణపై సమీక్ష

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ డిల్లీ నుండీ సోమవారం రాష్ట్రంలో 26 జిల్లాల ప్రభుత్వ అధికారులతో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం నుండీ అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు పాల్గొని జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలను వివరించారు. పిల్లలు మాదక ద్రవ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలుకు శ్రీకారం చుట్టారు. పాఠశాలలకు సమీపంలో మద్యం దుకాణాలు, సిగరెట్ దుకాణాలు నిర్వహించకుండా మరియు నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయం జరుగకుండా చర్యలు చేపట్టాలిమద్యం దుకాణాల్లో 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో ఉంచుకోరాదని, మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థుల్లో అవగాహన తేవాలి.ఈ వర్చువల్ సమావేశంలో స్థానిక పోలీస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండీ డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, సెబ్ అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుబ్రమణ్యం, ప్రభుత్వ ఆసుపత్రి సైకియాట్రిస్టు శారద, ఐసిడిఎస్ అధికారులు సంధ్యారాణి, చంద్రకళ, నాగలక్ష్మి, పాల్గొన్నారు.

కార్మికుడు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని హరేసముద్రం గ్రామ పరిధిలో ఉన్న శాతవాహన ఇస్పాత్ కార్మాగారంలో ఓ కార్మికుడు ప్రమాదశాత్తు ఆదివారం మృతి చెందాడు. బొమ్మనహాళ్ ఎస్ఐ శివ తెలిపిన వివరాల మేరక బీహార్ రాష్ట్రం గయా వద్ద పాక్రి గామానికి చెందిన మితిలేష్ కుమార్(20) అనే కార్మికుడు కొంతకాలం నుండి శాతవాహన కర్మాగారంలోని ఐరన్ పైపులు తయారీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం యథావిధిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఐరన్పైపు మితిలేష్ కుమార్ తలపై పడటంతో తీవ్ర గాయమై అక్కడికక్కడే కుప్పకూలి పోయి మృతి చెందిన్నట్లు తెలిపారు. అయితే ప్రాణపాయంతో ఉన్నాడనే ఉద్దేశంతో ఫ్యాక్టరీ సిబ్బంది బళ్లారి విమ్స్కు తరలించగా అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సోదరుడు మితిలేష్ భారతి కూడా ఇదే శాతవాహన ఫాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడని, ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవానికి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహా ధర్నా పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని తరిమెల గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పడం జరిగినది. అయితే జగనన్న కాలనీలో నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏ మాత్రం కల్పించలేదని అందువలన లబ్దిదారులకు ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న ఇంటి నిర్మాణానికి అనుగుణంగా ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వరనాగప్ప, దుబ్బన్న, రాజశేఖర్, శ్రీనివాసులు, నల్లప్ప, ఈశ్వరయ్య, దైవత్వం మహబూబ్ ,బాషా మసూద్ వలి,నాగమ్మ ,వెంకటలక్ష్మి, రామంజి ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అక్రమాస్తులపై సీబీఐతో విచారణ జరపాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ మూడున్నరేళ్లలో అక్రమంగా సంపాదించిన ఆస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ చేత సమగ్ర విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, న్యాయవాది సంజీవప్ప డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహాదేవ్, వై.గోపాల్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ఉషశ్రీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్లో చూపించిన ఆస్తుల విలువ, ఈ మూడున్నరేళ్లలో అక్రమంగా సంపాదించిన ఆస్తుల విలువను లెక్క గట్టి నియోజకవర్గం ప్రజలకు తేటతెల్లం చేయాలని డిమాండ్ చేశారు . ఎమ్మెల్యే కాగానే ఇసుక రీచ్ ల నుండి బెంగళూరుకు అక్రమంగా ఇసుక తరలించి కోట్ల రూపాయలు అర్జించిందని ఆరోపించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో , నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల లేఅవుట్ల వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులను వారిని తమ వైపుకు తిప్పుకొని లే అవుట్లలోప్రజా ప్రయోజనార్థం వదలవలసిన 10 శాతం స్థలాన్ని స్థలాన్ని లేఔట్ అప్రూవల్కు చెల్లించవలసిన ఫీజుల నుండి మినహాయిస్తూ తనకు20 శాతంకమిషన్లనుకట్టించుకుంటున్నారనిమండిపడ్డారు. కళ్యాణదుర్గం సుబేదార్ చెరువు ప్రాంతాన్ని తన బినామీలతో కొనుగోలు చేయించి లేఅవుట్లు వేసి అమ్ముకోవాలని చూస్తే కొందరు వ్యక్తులు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడంతో ఆగిపోయిందని గుర్తు చేశారు . ఉమ్మడి అనంతపురం జిల్లాలో కనగానపల్లి, కంబదూరు మండలాల్లో 160 ఎకరాల ప్రైవేట్ వ్యక్తుల భూమిని అడ్డదారుల్లో తన భర్త చరణ్, జీపు డ్రైవర్ తన అనుచరులపేరున పేరుతో రిజిస్టర్ చేయించుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు . ఈ భూమి కొనుగోలుకు మీకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు . ఇసుక రీచ్ ,అక్రమ లేఔట్ ల ద్వారా వచ్చిన అక్రమ సంపాదనతోనే భూముల కొనుగోలు చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరు అందిస్తారని ప్రగల్భాలు పలికి , నేటికీ గంపెడు మట్టి కూడా ఎత్తిపోయకుండా రైతుల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. కళ్యాణ దుర్గం పట్టణంలో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్న నియోజకవర్గ అభివృద్ధి కుంట పడుతున్నా పట్టించుకోకుండా తన సొంత సంపాదన పైనే దృష్టి సారించిన మంత్రి ఉషశ్రీ పైన , ఆమె భర్త చరణ్ రెడ్డి ఆస్తులపైన సిబిఐ, ఈడి విచారణ చేసి తేటతెల్లం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు హరిదాసు, మహాదేవప్ప, అశ్వర్థ, తిరుపాల్ , తదితరులు పాల్గొన్నారు.

రజకుల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర-తాడిపత్రి: రజకుల అభివృద్ధి తమ ధ్యేయంగా పనిచేస్తామని రజక సేవా సంఘం కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు. పట్టణంలోని పుట్లూరు రోడ్డు లో ఉన్న జెడ్ఎన్ ఫంక్షన్ హాల్ లో సోమవారము రజక సేవా సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రజక సేవా సంఘం కార్యవర్గం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. రజకుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రజక అభివృద్ధికి ప్రతి కార్యవర్గ, సంఘం సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం కార్యవర్గ సభ్యులు రజక కులస్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలం శ్రీధర ఘట్ట గ్రామంలో 17,18 తేదీలలో జరిగే గ్రామ దేవత మాత దేవమ్మ గ్రామ దేవర ఉత్సవానికి గ్రామంలో ఏర్పాటు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ యోగేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ కూడా కులమతాలక తీతంగా ఐక్యంగా ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నామని, ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా చర్యలు కూడా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులు, వీధి దీపాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.

18న ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-శింగనమల: టీడీపీ రాష్ట్ర జిల్లా కమిటీ పిలుపు మేరకు శింగనమల నియోజకవర్గ ద్వీసభ్యకమీటి సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, అలంనరసానాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈనెల 18న నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో శ్రీరామస్వామి దేవాలయం వద్ద ఈనెల 18వ తారీఖున బుధవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడునని, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీనివాసులు సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.

కామ్రేడ్ బంగిఎర్రి స్వామి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పేదల పక్షపాతి, స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ బంగిఎర్రి స్వామి భారత కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు స్లాగనీయమని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి సంజీవప్ప కొనియాడారు. సోమవారం స్థానిక బంగిఎర్రిస్వామి మెమోరియల్ హాల్లో 27వ సంస్మరణ సభ జరిగింది. ఎర్రిస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన నాయకులు ఆయన పేదలకు చేసిన సేవలను కొనియాడారు. భూ పోరాటాలలో పాల్గొని పేదవాడికి భూ పంపిణీ చేసిన ఘనత ఎర్రి స్వామిదని ప్రశంసించారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని అనుభవించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మహదేవ్, వై . గోపాల్ , మహదేవప్ప , హరిదాసు,, తిరుపాల్ అస్వత్త, ఉమేష్ పాల్గొన్నారు.

ప్రజా స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-డి.హిరేహాల్: ప్రజా స్వేచ్ఛను కాలా రాస్తున్న ప్రభుత్వం అంటూ మండలంలోని మలికేతి గ్రామం నందు జీవో ప్రతులను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ తాలూకా కార్యదర్శి ఎం.నాగార్జున మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఆందోళనలు అణిచివేసేందుకు వైసీపీ ప్రభుత్వం వివిధ మార్గాలలో అడ్డుకట్ట వేస్తుందని, ప్రజాస్వామిక హక్కులను కాలరాసే జీవో 1ను సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంత ఉత్తర్వులు జారీ చేయడంపై హర్ష వ్యక్తం చేశారు. సీఎం ఇప్పటికైనా విజ్ఞత ప్రదర్శించి ఆంగ్లేయులు కాలం నాటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి సిపిఐ పార్టీగా డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ హైకోర్టు లో జీవో కు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన తరువాత కోర్ట్ ఈ నెల 23 తేదీ వరకు సస్పెండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. 20 తేది రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని, కోర్టు నిర్ణయించడం సంతోషకరం అని అన్నారు. 1861బ్రిటిష్ కాలం నాటి చట్టాలను తీసుకు వచ్చి సభలు, సమావేశాలు, రోడ్డు షోలు నిర్వహించకుండ నల్ల చట్టాలను తీసుకు రావడం దుర్మార్గం, అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అణిచి వేయడానికి రాష్ట్ర హెూంశాఖ కార్యదర్శి ద్వారా జీవో నెంబర్ వన్ తీసుకు రావడం అప్రజాస్వామికం భావప్రకటన స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి వెంటనే జీవో నెంబర్ వన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరేహాళ్ మండల కార్యదర్శి హనుమంతు, నాగిరెడ్డి, రామప్ప, మల్లికార్జున, మూర్తి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

టవాళ్లు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రేణి మాకులపల్లి గ్రామంలో 17వ తేదీ మంగళవారం జరిగే గ్రామ మారమ్మ దేవత దేవర ఉత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ బోయ రామాంజనేయులు తన సొంత నిధులతో అమ్మవారి బోనాలు పూజా కార్యక్రమానికి వినియోగించేందుకు టవాళ్లను పంపిణీ చేశారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రాప్తాడు: కోడి పందాలు, జూదం ఆడకూడదని, గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోవాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పీవై ఆంజనేయులు హెచ్చరించారు. సోమవారం తన సిబ్బందితో కలిసి వరిమడుగు, పాలచెర్ల, బోగినేపల్లి గ్రామాలలో పర్యటించి ప్రజలకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.

పేదల కష్టాలు తీర్చేందుకు సిద్ధం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: అనాధలు నిరుపేదల కష్టాలు తీర్చేందుకు తామెప్పుడు సిద్ధమే నని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యుడు రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు సోమవారం అనాథల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున రూరల్ పరిధిలోని ఆకుతోట పల్లి గ్రామంలో ఉన్న అమ్మఒడి అనాధాశ్రమం లో సుమారు 25 మంది వృద్ధులకు భోజన సదుపాయాలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ తమ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ పుట్టిన రోజు వేడుకలను అనాథ వృద్ధుల ఆశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రజల సమస్యలు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేసే విధంగా విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురిస్తుందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుంతకల్ రిపోర్టర్ బి.వెంకటరాముడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల కన్వీనర్ వాల్మీకి మోహన్,గోవింద నాయక్, ఓబులేషు,వినోద్ రెడ్డి,విష్ణు, శివ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం ప్రచురిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక మరింత ప్రజా మన్ననలు పొందుతూ ప్రజా చైతన్యం కోసం మరింత విశ్లేషమైన వార్తలు ప్రచురించాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. సోమవారం టిడిపి మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విశాలాంధ్ర గుంతకల్లు రిపోర్టర్ బి.వెంకటరాముడు ఆధ్వర్యంలో విశాలాంధ్ర క్యాలెండర్లను మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి మాజీ ఎంపీపీ అడ్వకేట్ ప్రతాప్ నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తలారి మస్తానప్ప,టిడిపి కసాపురం సర్పంచ్ అభ్యర్థి రంజాన్ ,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురువ సురేష్,తులసి రామ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన అటెండర్

విశాలాంధ్ర-గుంతకల్లు : రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ తిప్పేస్వామి లక్షలు తీసుకుని మోసం చేశాడని గుంతకల్లు పట్టణంలోని సంజీవనగర్ కు చెందిన ఓ యువతి గురువారం మండల తహశీల్దార్ బి.రాముకు ఫిర్యాదు చేసింది.ఆ యువతికుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల సంతకాల కోసం కార్యాలయానికి వెళ్ళినపుడు తిప్పేస్వామి పరిచయం చేసుకున్నాడన్నారు.ఫిర్యాదును ఉన్నతాధికారులకు పంపినట్లు తహశీల్దార్ తెలిపారు

కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని డొనెకల్లు గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త ప్రకాష్ కు అపెండిక్స్ ఆపరేషన్ చేయించుకోవడంతో జిల్లా ఖోఖో ప్రెసిడెంట్ వై భీమరెడ్డి సోమవారం గుంతకల్లు పట్టణంలోని ప్రితి నర్సింగ్ హెూమ్ చికిత్స పొందుతున్నారు. కార్యకర్త ప్రకాష్ పరామర్శించి వైద్యులు ద్వారా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ పి. సురేష్, పి. రాంబాబు, మల్లికార్జున, సత్యమయ్య తదితరులు ఉన్నారు.

అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండలకేంద్రంలోని కమలపాడు రోడ్డులో వున్న అగాపే ఆనాథ వృద్ధా శ్రమంలో సోమవారం అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. చందన గ్రామానికి చెందిన స్టోర్ లక్ష్మీనారాయణ 8వ వర్ధంతిని సందర్భంగా ఆయన కుమారుడు స్టోర్ నాగరాజు వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. స్టోర్ లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి కలగాలని,నాగరాజు కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశ్రమంలోని వారందరూ దేవున్ని ప్రార్థించారు.

కానిస్టేబుల్ పరీక్షా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-గుంతకల్లు: అనంతపురం జిల్లాలో కానిస్టేబుల్ పరీక్షల నేపథ్యంలో సోమవారం గుత్తి,పామిడి కేంద్రాలలో జరుగుతున్న కానిస్టేబుల్ పరీక్షల కేంద్రాలను గుంతకల్లు డిఎస్పి నరసింగప్ప పర్యటించి పరిశీలించారు.గుత్తి, పామిడి సీఐలు,ఎస్సైలు, పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన సీఎం

విశాలాంధ్ర-గుంతకల్లు : జగన్ కు ప్రజలు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ విమర్శించారు. సోమవారం ఆరో వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ వాల్మీకి కేశప్ప ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి ఎస్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మాజి కౌన్సిలర్ శివన్న,కసాపురం సర్పంచు అభ్యర్థి రంజాన్ ,టిఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురుబ సురేష్ ,మైనాటి పట్టణ నాయకులు బందా నవాజ్ ,టి.సుంకప్ప,టి. జరాముడు, టి.లోకనాథ్, టి.సురేంద్ర, రమేష్,పులికొండ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: తెలుగుదేశం పార్టీ యువ నేత మారుతి చౌదరి ఆధ్వర్యంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను శర్మాస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని యువ నేత ఆకాంక్షిస్తూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు పాటుపడి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోరేపల్లి మల్లికార్జున పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్ గోళ్ళ వెంకటేశులు పాల్గొన్నారు

వడ్డెర్లు ఐక్యతతో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గంలో వడ్డెర్లు కూడా రాజకీయాలకి అతీతంగా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వడ్డెర్ల కులం సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఉరవకొండ లోని రోడ్లు భవనాల అతిథి గృహంలో వడ్డెర్ల కులస్తులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక విద్యాపరంగా అన్ని రంగాల్లో కూడా వడ్డెర్లు వెనకబడి ఉన్నారని వారు పేర్కొన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వడ్డెరలు అందరూ కూడా ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి ఒకటో తేదీన నియోజకవర్గ వడ్డెర్ల కులస్తుల సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు కూడా హాజరు కావాలన్నారు. ఇందులో ప్రధానంగా స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు గురించి చర్చించడంతో పాటు వడ్డెర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కూడా ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వడ్డెర్ల సంఘం నాయకులు గోవిందరాజులు, ఆంజనేయులు, భీమేష్, బాబు, లాలు స్వామి, వీరన్న బాబు, గంగరాజు, హంపయ్య, మల్లీ శంకరయ్య, మోహన్,ఎర్రి స్వామి, పాల్గొన్నారు.

దొంగ అరెస్టు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: తాళం వేసిన వేసిన దుకాణాలలో చోరీలకు పాల్పడే అంతర్ జిల్లా నిందితుడి అరెస్టుచేసి2 కార్లు, ఎలెక్ట్రికల్ ప్రొజెక్టర్లు, సౌండ్ స్పీకర్లు, కంపుటర్ సామాగ్రి, లాప్ టాప్ , సెల్ ఫోన్ , నగదు రూ.17000 స్వాధీనం చేసుకొన్నట్లు ఇంచార్జి డిఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు.స్వాధీనం చేసుకొన్నవీటన్నింటి విలువ రూ. 11, 82, 800 ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం10 కేసుల్లో అరెస్టై .. ఇదివరకే 25 కేసుల్లో సాయితేజ నిందితుడు అన్నారు. అరెస్టయిన నిందితుడి కరటూరి సాయి సత్య తేజ, అంకంపల్లి గ్రామం, ఆత్రేయపురము మండలం కోనసీమ జిల్లాకు చెందిన వ్యక్తి. ఇతను స్పిన్నింగ్ మిల్ లో కూలీ పనులు చేసేవాడు. తాళం వేసిన దుకాణాలను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళ దొంగతనాలు మొదలు పెట్టాడు.ఇదివరకే...గుంటూరు, నెల్లూరు, ఈస్ట్ గోదావరి, రాజమండ్రి, వెస్ట్ గోదావరి, తిరుపతి రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట, ఏలూరు, విశాఖపట్నం, రాజమండ్రి పోలీసు స్టేషన్ ల పరిధిల్లో 25 దొంగతనాలు చేశాడు. ఆ కేసులలో అరెస్టయి జువైనల్ హెూం కు వెళ్లొచ్చాడు. ఇతనిలో మార్పు రాలేదు. జువెనల్ హెూం నుండి బయటకు వచ్చాక కూడా షాపుల షట్టర్ తాళంను ఇనుప రాడ్డుతో పగులగొట్టి దొంగతనాలు చేశాడు. రాజనగరం, రాజమండ్రి అర్బన్, కావలి 2 టౌన్, ఒంగోల్ తాలూకా, నింద్ర, అనంతపురం 4 టౌన్, అనంతపురము 3 టౌన్, కర్నూల్ 3 టౌన్, కర్నూల్ 4 టౌన్ పోలీసు స్టేషన్ ల పరిధిల్లో 10 దొంగతనాలకు పాల్పడ్డాడు. అనంతపురం ఇన్ఛార్జి డీఎస్పీ , సీసీఎస్ డిఎస్పీ మహబూబ్ బాష పర్యవేక్షణలో స్థానిక త్రీటౌన్ సి.ఐ కత్తి శ్రీనివాసులు, ఎస్ ఐ వలి బాష, ఎ. ఎస్. ఐ చౌదరి, సిబ్బంది బృందంగా ఏర్పడి ఇతనిని స్థానికపిటిసి సమీపంలో అరెస్టు చేశారు.

జీవో1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-కనేకల్లు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపన రోడ్డు కూడలి యందు జీవో నెంబర్ ఒకటికి వ్యతిరేకంగా సోమవారం సీపీఐ మండల కార్యదర్శి ఎం.గౌస్ పీరా నిరసన తెలియజేసి బోగి మంటల్లో జీవో1 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన జీవోకు వ్యతిరేకంగా మకర సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా కనేకల్ పట్టణంలో రోడ్ సర్కిల్లో జీవో ప్రతులను దహనం చేసే ప్రయత్నం చేస్తుండగా పోలీసులకు పార్టీ కార్యకర్తలకు ఇరువురి మధ్య తోపులాట జరిగిందన్నారు. ధర్నా చేయడానికి అనుమతి తీసుకోవాలని తెలియజేశారన్నారు. మండల సహకార్యదర్శి ఎం శర్మాస్ వలి, పట్టణ సహాయదర్శి కే మాభాష, పట్టణ మహిళా కార్యదర్శి ఆసంబి, భావన కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు వి వన్నూరప్ప, ఏ ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి ఎం శాంతరాజు, మాల్యం కార్యదర్శి చందా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ప్రీమియర్ లీగ్ విజేత యంగ్ ఫైటర్స్

విశాలాంధ్ర-కదిరి: సంక్రాంతి పండుగ సందర్భంగా గత మూడు రోజులుగా కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో యంగ్ ఫైటర్స్ జట్టు విజేతగా నిలిచినట్లు కోచ్ నజీర్ తెలిపారు.కోచింగ్ క్యాంపు క్రీడాకారులను మరియు సీనియర్స్ ని నాలుగు జట్లు గా విభజించి మ్యాచ్ లను నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి మండల క్రికెట్ సంఘం కోశాధికారి ముబారక్, సంయుక్త కార్యదర్శి విజయ్, సాధన పాఠశాల హెడ్ మాస్టర్ సాదిక్ విచ్చేసి ఆర్డీటీ అందించిన క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందించారు. అలాగే ఇటీవల క్రికెట్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ఎంపికయినా అర్షియా, వింధ్య భారతిలకు అభినందనలు తెలియచేసారు.. కార్యక్రమం లో నరసింహ మూర్తి, విజయ్, సీనియర్ క్రీడాకారులు అనిల్, చంద్ర, సంపత్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ఇస్తున్న 1,80,000ను 5 లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గణేష్ కూడలిలోని సీపీఐ కార్యాలయంలో పోరుబాట గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో నిర్మిస్తున్నా మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు 1,80,000 ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. పట్టణాలలో ఇళ్ల స్థలాల కేటాయింపులో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్ల స్థలాలు కేటాయించాలన్నారు. జనవరి 17 నుంచి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ చేపడతామన్నారు. ఫిబ్రవరి 6న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, మహిళా సమైక్య సభ్యురాలు జయలక్ష్మి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కెరికిరా గ్రామపంచాయతీ లోని వినాయకనగర్ లో సోమవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో అంబికా లక్ష్మీనా రాయణ , హెచ్ ఎన్ రాము ఎక్స్ సర్పంచ్, ఎక్స్ ఎంపీటీసీలు, ఆంజనేయులు ప్రకాష్ వీవర్స్ కాలనీ ఆంజనేయులు, యూనిట్ ఇన్చార్జ్ మల్లికార్జున, మదన్ గోపాల్ రెడ్డి, రామకృష్ణ, మూర్తి, జగప్ప, నరసింహప్ప, వెంకట్రామప్ప, సుధాకర్ రెడ్డి బుడెన్ సాబ్, రాజప్ప తెలుగు యువత నాయకులు నూరు మొహమ్మద్, నాగేంద్రబాబు జయరాం అశ్వత్ నారాయణ, శివ, రమేష్ తో కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలో 40 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని ఈదుల బాలాపురం గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాలకు చెందిన వ్యక్తులు సోమవారం ఎమ్మెల్యే శంకర్నారాయణ ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండల పరిధిలోని చాలకూరు గ్రామంలో సర్పంచ్ లలితమ్మ, లక్ష్మీ, నరసప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్నారాయణ పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే వారికి వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మండల కన్వీనర్ నారా యణరెడ్డి, ఎంపీటీసీ నందిని వరంధామ, సర్పంచులు రామాంజనేయులు, కిష్టప్ప సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప, ఆదినారాయణ రెడ్డి, నరసింహులు, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు, ఈ ఓ ఆర్ డి నాగరాజు రావ్, ఏఈఓ అశోక్, సచివాలయ సిబ్బంది వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామం నందు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు గ్రామంలో గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా ఐదు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 6900 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండలంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎం అగ్రహారం గ్రామంలో యువనాయకుడు సానే హరినాథ్ రెడ్డి నిర్వహించిన క్రికెట్ పోటీలో భాగంగా ఫైనల్ మ్యాచ్ వీక్షించడానికి ముఖ్య అతిధి గా నల్లచెరువు మండల అధ్యక్షులు కె. రమణారెడ్డి పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ ముగిసిన అనంతరం విజేతలకు షీల్డ్ రూ.10,000, రన్నర్స్ కి షీల్డ్ రూ.5000, బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైనల్ చేరిన సీవీ పల్లి, సీవీ పల్లి బ్లాక్స్,జట్లకు శుభాకాంక్షలు తెలియజేసి ఆటను ఆటలాగే చూడాలని, ఇరుజట్లకు సూచించారు. ఇలానే మండలం లో జరగబోయే ఇలాంటి పోటీలలో ఇరుజట్లు విజ యాలు సాందించి ఇలాంటి ట్రోఫీ లను గ్రామానికి తీసుకురావాలి సూచించారు.

పందెం రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధిలోని వైటీ రెడ్డిపల్లి గ్రామ ఊరి బయట సంక్రాంతి సందర్భంగా కోడి పందెం రాయుళ్లు కోడి పందాలు ఆడుతుండగా ఎస్సై నాగ స్వామి మరియు సిబ్బంది కలిసి గ్రామంలో పరిసర ప్రాంతాలలో దాడి చేయగా కోడిపందాలు ఆడుతున్న వారిని అరెస్టు చేయగా వారి దగ్గర నుంచి 5 కోడిపుంజులు, 12 కోడి కత్తులు, ఆరు బైకులు మరియు 28,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని, గ్రామాలలో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు కానీ, జూదము కానీ ఆడకూడదని దండోరా వేయించిన పెడచెవిన పెట్టి ప్రజలు జూదాలలో పాల్గొంటున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉందని, గ్రామాలలో నాటు సారా, కర్ణాటక లిక్కర్ను తీసుకువచ్చే వారిని ఉపేక్షించే పరిస్థితి లేదని ఎస్ఐ నాగ స్వామి తెలిపారు.

జనసేనలో చేరిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహంలో సోమవారం నియోజకవర్గంలోని తాడిమరి మండలం చిలకొండయ్య పల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు పార్టీలో చేరాయి. అదేవిధంగా మాలగుంట్ల పల్లి గ్రామానికి చెందిన మూడు కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చడంతోనే పార్టీలో చేరడం మాకు ఎంతగానో ఆనందంగా ఉందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో చిరాకొండాయపల్లి గ్రామానికి చెందిన దామోదర్ కార్తీక్ నారాయణప్ప నారాయణస్వామి శంకరప్ప శివకుమార్ పుల్లన్న దామోదర్ కాగా మాల గుండ్లపల్లి గ్రామానికి చెందిన సూరి ఆదెప్ప పూజారి శంకర్ లకు పార్టీ కండువా కప్పి, పార్టీ అభివృద్ధి కొరకు సైనికుల్ల పని చేయాలని, చిలక%శీ% మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ముగిసిన ఎం ఆర్ సి షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎమ్మార్సీ భవన్ ఆవరణములో గత ఐదు రోజులుగా షటిల్ టోర్నమెంటు నిర్వహిస్తూ ఆదివారం సాయంత్రం ఫైనల్స్ తో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు కృష్ణ ప్రసాద్, అధ్యక్షులు మధు, కార్యదర్శి రాజు, సహకార దర్శి నాగరాజు లు మాట్లాడుతూ మొదటి మ్యాచ్లో రమేష్ వర్సెస్ రహిమాన్ అండ్ నిఖిల్ తలపడగా అలీ అండ్ రమేష్ విజేతలయ్యారనీ తెలిపారు. రెండవ మ్యాచ్లో లోకేష్ అండ్ చైతన్య వర్సెస్ కృష్ణమోహన్ అండ్ లింగమాచారి మ్యాచ్లో లోకేష్ అండ్ టీం గెలిచిందన్నారు. ఫైనల్ మ్యాచ్లో అలీ అండ్ రమేష్ వర్సెస్ లోకేష్ అండ్ చైతన్య టీములు తలపడగా అలీ అండ్ రమేష్ జట్టు విజయాన్ని సాధించింది అన్నారు. విన్నర్స్ గా అలీ అండ్ రమేష్ కు పదివేల రూపాయలు, రన్నర్స్ గా లోకేష్ అండ్ చైతన్యకు 5000 రూపాయలు, థర్డ్ ప్లేస్ లో వచ్చిన రహిమాన్ అండ్ నిఖిల్ జట్టుకు 2000 రూపాయలు, నాలుగవ ప్లేస్ లో వచ్చిన కృష్ణమోహన్ అండ్ లింగమాచారికి వెయ్యి రూపాయల నగదు బహుమతిని, మెమెంటోళ్లను వడ్డే బాలాజీ, సీతారామయ్య, కిరణ్ (మిస్టర్ సెవెన్), నిమ్మ చంద్ర, ముఖ్య అతిథుల చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ షటిల్ టోర్నమెంట్ ఎంఆర్సి సెటిల్ నిర్వహణ ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అఖిల్, లచ్చి, నారాయణస్వామి, ధను, చరణ్ తో పాటు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్తల నడుమ సవితమ్మ జన్మదినం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ(45)వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి ఆమె అభిమానులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా కృష్ణదేవరాయల సర్కిల్ నుంచి దర్గా సర్కిల్ వద్ద అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద అభిమానులు గుంపులు గుంపులుగా ఏర్పడి ఆమెపై పూల వర్షం కురిపించారు. ఎన్టీఆర్ విగ్రహాని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్పతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటి వరకు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో సవితమ్మ నాయకత్వం వర్ధిల్లాలని, ర్యాలీ నిర్వహించి వారి ఇంటి వద్ద వేదికపై కేకును కోసి గజమాలతోనూ పూల బొకేలతోను కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. సాయంత్రం బాబాయ్య దర్గా సర్కిల్లో నుంచి బాబాయ్య దర్గా వరకు పకీర్ల నృత్యము నాట్యముతో ఊరేగింపు చేసుకుంటూ దర్గాకు పట్టు చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కార్యకర్తలు ముఖ్యంగా మహిళ నాయకులు ఎక్కువమంది పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలోని రైతులు ప్రజలు ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఇండ్ల వెంకటం పల్లి లో లక్ష్మీ చెన్నకేశవ ఆలయాన్ని సందర్శించి అక్కడ ఆయన ప్రత్యేక పూజలు, అర్చకుల మాంత్రోత్సవాలతో నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ ధర్మకర్త అమెరికా చెన్నారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ రత్నమ్మ, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల వ్యాప్తంగా సంక్రాంతి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మూడు రోజులపాటు ఈ పండుగను ఎంతో ఉత్సాహంతో నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా స్కూళ్లకు సెలవులు రావడంతో పిల్లలందరూ గ్రామాల్లో ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకున్నారు. ఇళ్ల దగ్గర రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించారు. దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి.

కాంస్య పథకం సాధించిన జిల్లా హాకీ జట్టు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఆంధ్రప్రదేశ్ హాకీ ఆధ్వర్యంలో నంద్యాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న 13వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర హాకీ పోటీలలో సత్య సాయి జిల్లా జట్టు తృతీయ స్థానంను కైవసం చేసుకున్నట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్లో విజయనగరం జిల్లా జట్టుపై 3-0, ఎన్టీఆర్ జిల్లా జట్టుపై 6-0, రెండవ రోజు ఏలూరు జిల్లా జట్టుపై 4-1 స్కోరుతో విజయం సాధించిందని మధ్యాహ్నం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో గత ఏడాది విజేత విశాఖపట్నం జిల్లా జట్టుపై విజయం సాధించడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన మహమ్మద్ రఫీ హ్యాట్రిక్ గోల్స్ తో సాధించడం మ్యాచ్ నిర్ణీత సమయంలో ఇరుజట్లు 3-3 స్కోర్ తో డ్రా అయ్యిందని పెనాల్టీ షూట్ అవుట్ లో 3-1 స్కోరుతో విజయం సాధించి సెమీఫైనల్కు చేరుకుందన్నారు. సెమీ ఫైనల్ లో సత్యసాయి జిల్లా జట్టు అనకాపల్లి జిల్లా జట్టుతో తలపడి 3-1 స్కోరుతో ఓటమిపాలు కాగా మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్లో కడప జిల్లా జట్టుతో తలపడి నిర్ణీత సమయానికి ఇరుజట్లు 1-1 స్కోరుతో డ్రా అయిందన్నారు. పెనాల్టీ షూట్ అవుట్ లో 2-1 స్కోర్ తేడాతో విజయం సాధించి కాంక్ష పథకమును సొంతం చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా విజయం సాధించిన జిల్లా జట్టుకు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణుక్యరాజు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు రవికిరణ్ చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగిందన్నారు. తదుపరి విజయం సాధించిన జట్టు సభ్యులను, కోచ్ హుసేన్, హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ ,శ్రీనివాసులు, బండి వేణుగోపాల్, వళ్లెం వేణుగోపాల్, అంజన్న, గౌరీ ప్రసాద్ తో పాటు సీనియర్ క్రీడాకారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తెలుగు రాష్ట్ర భారీ వాహన డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం డ్రైవర్ల సమస్యలను తీర్చాలని కోరుతూ భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ నుండి గొల్లపల్లి సభా వేదిక వరకు భారీ సంఖ్యలో ర్యాలీగా వెళుతూ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర భారీ వాహన డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ హక్కుల సాధనా సమితి వ్యవస్థాపకులు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు బాబురావు మాట్లాడుతూ పంట పండించిన రైతుకు నేడు ఆహారం లేకుండా పోతుందని, రైతు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించాలంటే డ్రైవర్ కావాలని, అదేవిధంగా మెడిసిన్సు, శవాన్ని తరలించాలంటే అంబులెన్స్ కావాలని అందరికీ తెలుసు, కానీ డ్రైవర్ గురించి పట్టించుకునే నాథుడే నేడు కరువయ్యారని, ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదనను వ్యక్తం చేశారు. డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలకు పని చేసే సమయంలో ఒక గంట డ్రైవర్ల గురించి వారి కుటుంబాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డ్రైవర్లు తెలుసు తెలియకో ఎక్కడైనా ప్రమాదాలు చేస్తే వారిని జనాలందరూ కూడా చావగొట్టడంతోపాటు అనరాని మాటలతో దూషించడం మా మనోభావాలను దెబ్బతింటునా ్నయన్నారు. అనవసరంగా డ్రైవర్ల పై దాడి చేసిన వారిపై నాన్ బెయిలబుల్ తో పాటు కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్స్ అండ్ క్లీనర్ హక్కుల సాధన సమితి రామ్మోహన్రావు, చౌదరి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరమణ, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివ, ఉపాధ్యక్షులు మసూద్ అలీ, జిల్లా ఇన్చార్జ్ చంద్రశేఖర్, ధర్మవరం అధ్యక్షులు హరికృష్ణ, తోపాటు వందలాదిమంది డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు హాజరుకండి

విశాలాంధ్ర - అగళి: మడకశిర పట్టణంలోని యాదవ కల్యాణమండపం లో మంగళవారం నిర్వహించే శిక్షణ తరగతులకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో 5 మంది శిక్షణ బృం దంతో మంగళవారం ఉదయం 10 గంటలకు (ఆర్, టి ,ఎస్,) రియల్ టైం స్ట్రాటజి కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలందరికీ ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం జరుగు తుందన్నారు. జిల్లా అధ్యక్షులు బీకే పార్థ సారథి హాజర వుతారని కావున మండలం లోని మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇన్చార్జులు సర్పంచులు మాజీ కోఆప్షన్ సభ్యులు మాజీ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు బూత్ కన్వీనర్ల, వార్డ్ అధ్యక్షులు పంచా యతీ అధ్యక్షులు, తాలూకా బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, టి ఎన్ టి యు సి డాక్టర్ సెల్ అనుబంధ సంఘాల సభ్యులు చెరువు సంఘం మాజీ అధ్యక్షుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర - అగళి :టీడీపీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ఆదివారం కలిసి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన తుమకూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జి. చంద్రశేఖర్ గౌడ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, కోడి పల్లి సర్పంచ్ మూర్తి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మధు, డి తిప్పేస్వామి, సోకత్ అలీ ఖాన్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వేట ఉత్సవం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో వెలసిన ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పార్వేట ఆలయ అర్చకులు నరసింహ స్వామి ఆచార్యులు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.సోమవారం ఆనవాయితీ ప్రకారం మకర సంక్రాంతి రోజున పార్వేట ఉత్సవంలో స్వామివారి ఆలయంలో నిత్య కైంకర్యాలు సంరక్షణ కుంకుమార్చన అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు ఆలయ ప్రాంగణము నుండి కదిరికొండ వరకు ఊరేగింపుగా వెళ్ళిన అనంతరం కదిరి కొండ వద్ద పాల పొంగు కార్యక్రమం అనంతరం పారువేట మండపం వద్ద శ్రీవారు విల్లు ఎక్కుపెట్టి (కుందేలు) పార్వేట ఉత్సవంలో భక్తులు పాల్గొన్నారు.భక్తుల కోలహాలం మధ్య పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం సంప్రదాయ ప్రకారం ఉట్ల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈఓ పట్టెం గురు ప్రసాద్, పాలక మండలి చైర్మన్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు తెప్పోత్సవం

విశాలంధ్ర-నల్లచెరువురూరల్: మండల పరిధిలోని పంతులు చెరువుకట్ట గంగమ్మ తెప్ప మహోత్సవం కార్యక్రమం నేడు రంగరంగ వైభవంగా జరుగనున్నది. సోమవారం తెప్పపనులను మండల నాయకులు పరిశీలించారు. పలువురు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సంప్ర దాయబద్ధంగా అందరి సహకారంతో నిర్వస్తున్నామని, ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్దారెడ్డి నేతృత్వంలో జరుగు కార్యక్రమంకు భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఎంపీపీ రమణారెడ్డి, జడ్పీటీసీ అనితా విశ్వనాథ రెడ్డి, సర్పంచ్ స్వర్ణ లత, వైస్ఎంపీపీ నారాయణ స్వామి, జిల్లాకార్యదర్శి లక్ష్మీపతియాదవ్, సింగిల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, కరీం, సర్పంచ్ సమివుల్ల, రమణారెడ్డి పాల్గొన్నారు.

వెండి త్రిశూలం బహుకరణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని దుర్గమ్మ తల్లి దేవాలయమునకు పట్టణానికి చెందిన దాసరి వెంకటేశులు (చిట్టి) కుమారుడు కార్తీక్ నేత దంపతులు సోమవారం రోజున ఒక కేజీ నూరు గ్రాములు బరువు గల వెండితో తయారుచేసిన త్రిశూలమును(విలువ రూ.86,000) ఆలయ చైర్మన్ సిరిపి పర్వతయ్యకు అందజేశారు. అనంతరం గుడిలో వారి పేరిటన ప్రత్యేక పూజలను చేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశులు ఆలయ సిబ్బంది మల్లికార్జున, హరి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగుల ముగ్గులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కేశవ నగర్ కు చెందిన డిజైనర్ నాగరాజు, ఉషా రాణి లు సంక్రాంతి పండుగ సందర్భంగా తమ వీధి ఆవరణములో పది అడుగుల పొడవు, 4 అడుగుల వెడల్పుతో సంక్రాంతి పండుగ ను తలపించే, రంగుల హరివిల్లు ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అందరికీ గుర్తుండేలా ముగ్గులను వేసే వారమని, నేడు ఈ సంవత్సరం పట్టు చీరలో కొంగులో నెమలి డిజైన్ అంచుల్లో ఫ్లవర్ డిజైన్ నడుము మొత్తం ఫ్లవర్ డిజైన్తో కూడినటువంటి ముగ్గును వేయడం జరిగిందన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తలుపుల: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ జన్మదిన వేడుకలు తలుపుల మండలంలో సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్వి రమణ, హాసన్, అశోక్, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, హుస్సేన్ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పేదల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మా వేమయ్య యాదవ్ అన్న నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.